


నారాయణఖేడ్ : నమూనా ఈవీఎంతో ప్రచారం చేస్తున్న జయశ్రీరెడ్డి


అందోల్ : అందోల్‌లోని పలువార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఉదయ్‌బాబుమోహన్, పార్టీ నాయకులు


రాయికోడ్ : హోటల్‌లో చాయి చేస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

## బీఆర్ఎస్‌లో చేరిన స్వతంత్ర అభ్యర్థి దావిద్

అందోల్, నవంబర్ 25 : అందోల్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దావిద్ శనివారం పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్‌రెడ్డి, రాహుల్‌కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా దావిద్‌కు వారు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎంతో చేస్తుందన్నారు. రాష్ట్రంలో మళ్లీ గెలిచేది కూడా బీఆర్ఎస్ అని దీన్ని దృష్టిలో పెట్టుకుని స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్‌కు మద్దతు తెలిపామన్నారు. తనవంతుగా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, నాయకులు లింగాగౌడ్, శివశేకర్ పాల్గొన్నారు.


అందోల్: స్వతంత్ర అభ్యర్థి దావిద్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జైపాల్‌రెడ్డి, రాహుల్‌కిరణ్

## పోలింగ్‌కేంద్రం పరిశీలన

హత్నూర, నవంబర్ 25: మండలంలోని ముచ్చర్ల గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని మెదక్ డీపీవో సాయిబాబా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్‌కేంద్రాల వద్దకు వచ్చే ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ర్యాంప్, విద్యుత్, మూత్రశాలలు, ఫ్యాన్స్, మంచినీటి సౌకర్యం వసతులు కల్పించాలని తెలిపారు. ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో సువర్ణ పాల్గొన్నారు.


ముచ్చర్లలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డీపీవో సాయిబాబా


సిర్గాపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు


హత్నూర : దౌల్తాబాద్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు


హత్నూర : మంగాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర లేబర్‌వెల్ఫేర్‌బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి

# అభివృద్ధి చేసింది బీఆర్ఎస్సే

- కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు
- ప్రచారంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- అవకాశం ఇవ్వండి- మీకు సేవ చేస్తా
- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

కల్హేర్, నవంబర్ 25 : మంచోళ్లతోనే మార్పు వస్తుందని, ముంచేటోళ్లతో మార్పురాదని కాంగ్రెస్‌ను ఉద్దేశించి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడారు. కల్హేర్ మండలంలోని మహాదేవుపల్లి, దేవునిపల్లి, పొమ్యానాయక్ తండా, ఇందిరానగర్ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, జడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఎంపీపీ గుర్రపు సుశీలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించగా గ్రామస్తులు, గిరిజనులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు రైతులకు ఇవ్వడంతో పుట్లకొద్దీ వరి ధాన్యం పండించుకున్నారన్నారు. అన్ని పార్టీల మాటలు విని ఆలోచించి అభివృద్ధి చేసిన తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కోరారు.

### ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

హత్నూర, నవంబర్ 25 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి మద్దతుగా హత్నూర మండలంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుంచుతున్న బీఆర్ఎస్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు.

### ఎమ్మెల్యే ప్రచారానికి బ్రహ్మరథం

రాయికోడ్, నవంబర్ 25 : అవకాశం ఇవ్వండి- మీ బిడ్డగా మీ సేవ చేస్తాను, మరోసారి అవకాశం ఇవ్వండి- మీ రుణం తీర్చుకుంటానని స్థానిక ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. శనివారం మండలంలోని పాంపాడు, అల్లాపూర్, మండల కేంద్రమైన రాయికోడ్, పీపడ్‌పల్లి, మహ్మదాపూర్, ధర్మాపూర్, యూస్‌పూర్, సంగాపూర్, సింగితం గ్రామాల్లో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఇంటింటి ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ఓటేస్తే కష్టాలు తప్పవని, తిరిగి అంధకారంలోకి వెళ్తామని ఆయన అన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. సమావేశంలో జడ్పీటీసీ మల్లికార్జున్‌పాటిల్, ఏఎంసీ చైర్మన్ విజయలక్ష్మి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్నపాటిల్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్‌పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ విఠల్, బీఆర్ఎస్ అధ్యక్షుడు, కార్యదర్శి బస్వరాజు పాటిల్, శంకర్, వరం వైస్ చైర్మన్ తుకారంకురుమ, జిల్లా మైనార్టీ నాయకుడు నాజీంపాటిల్, ఎంపీటీసీలు శివకుమార్‌పాటిల్, నిరంజన్, పండరి, ఎంపీపీ కో-అప్షన్ మెంబర్ అబెదాలి, సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.


సిర్గాపూర్ : కడ్పల్‌లో వృద్ధులకు పార్టీ మ్యానిఫెస్టో వివరిస్తున్న మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్


కల్హేర్ : పొమ్యానాయక్ తండాలో మహిళలను ఓటు అడిగితే కారుకే వేస్తాం అంటున్న గిరిజన మహిళలు


రాయికోడ్ : ధర్మాపూర్‌లో కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్


కంగ్టి : ముర్కుంజాల్ గ్రామంలో వాల్‌పోస్టర్‌ను అతికిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


రాయికోడ్ : చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్


రాయికోడ్ : రాయికోడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్


రాయికోడ్ : ఎమ్మెల్యేకు మంగళహారతితో స్వాగతం పలుకుతున్న ఏఎంసీ చైర్మన్ విజయలక్ష్మి


రాయికోడ్ : బట్టలను ఇస్త్రీ చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే క్రాంతికిరణ్


రాయికోడ్ : భోంగోండశ్వరస్వామి విగ్రహాలను దర్శించుకున్న ఎమ్మెలే క్రాంతికిరణ్